ప్రజాశక్తి

బుధవారం 10 డిసెంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అదరహో... అమరావతి బాలోత్సవం

అట్టహాసంగా 8వ పిల్లల పండుగ ప్రారంభం

ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పిల్లల పండుగ అమరావతి బాలోత్సవం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు సాగే చిన్నారుల పండుగలో ఆరవై అంశాలలో విద్యార్థులు భాగస్వాములు కానున్నారు. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం 8వ పిల్లల పండుగ చిన్నారుల ఆనందోత్సాహాల నడుమ ప్రారంభమైంది. చిన్నారులు ప్రదర్శించిన జానపద, సాంప్రదాయ నత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు మట్టి ముద్దలతో వివిధ కళాకతులను అద్భుతంగా మలిచారు. వ్యాసరచన, వ్యక్తిత్వం, కథా రచన, కార్టూనిస్ట్, అంతర్జాలంలో అన్వేషణ, విచిత్ర వేషధారణ, లఘునాటిక దేశభక్తి గీతాలాపనలు, క్లాసికల్ డాన్స్, ఫాన్సీ డ్రస్ వంటి వివిధ అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ పిల్లల పండుగలో ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన 300 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా 15 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు.

(పూర్తి వివరాలు మెయిన్; టాబ్లాయిడ్ లోపలి పేజీల్లో)

'ఉపాధి'కి ఎసరు

- భారీగా వేతన బకాయిలు
- కృష్ణాజిల్లాలో రూ.3.24 కోట్లు
- ఆరు నెలలుగా కార్మికులు ఎదురు చూపులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి కోడూరు మండలం ఉల్లిపాలెం గ్రామానికి చెందిన బడే శ్రీనివాసరావు, కోలా సోమేశ్వరరావు ఇద్దరూ ఉపాధి కూలి పనికి వెళ్లారు. ఈ ఏడాది జూన్లో ఒక్కొక్కరు 10 రోజులు పని చేశారు. కానీ అధికారులు ప్లే స్లిప్‌లు ఇవ్వలేదు. రోజుకు సగటున రూ.281.34 చొప్పున ఒక్కొక్కరి ఖాతాలో రూ.2,813 జమ కావాలి. కానీ జమకాలేదు. ఈ గ్రామంలో వీరు పనిచేసే రెండు గ్రూపుల్లోని కార్మికులందరి పరిస్థితి ఇలాగే ఉంది. ఇక్కడే కాదు.. కంకిపాడు మండలం పునాదిపాడుకు చెందిన కొండేటి (మిగతా 2లో)

మండలాల వారీగా బకాయిల వివరాలు

మండలం	బకాయి (రూ.ల్లో)
అవనిగడ్డ	7,72,737
బంటుమిల్లి	6,42,178
చల్లపల్లి	4,75,671
గన్నవరం	27,53,615
ఘంటసాల	2,95,210
గుడివాడ	9,97,886
గుడ్లవల్లేరు	16,05,896
గూడూరు	12,21,754
కంకిపాడు	16,15,310
కృత్తివెన్ను	9,53,159
మచిలీపట్నం	41,54,593
మోపిదేవి	5,49,769
మొవ్వ	2,84,285
నాగాయలంక	2,18, 935
నందివాడ	36,00,995
పామర్రు	2,21,935
పమిడిముక్కల	6,57,612
పెడన	23,08,786
పెదపారుపూడి	2,05,146
పెనమలూరు	15,38,651
తోట్లవల్లూరు	2,03,068
ఉంగుటూరు	17,24,459
వుయ్యూరు	24,27,933
మొత్తం	**3,24,84,519**

నిండుకున్న ఖజానా

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రాంట్లు నిల్
- ఆర్థిక సంఘాల నిధులు కూడా పెండింగ్
- నేడు విఎంసి కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ : మరో మూడు నెలల్లో విజయవాడ నగర పాలక సంస్థ పాలకవర్గ పదవీ కాలం ముగుస్తున్న నేపథ్యంలో బుధవారం జరిగే కౌన్సిల్ సమావేశం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఉదయం 10.30 గంటలకు మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అధ్యక్షతన నగరపాలక సంస్థ సాధారణ సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ప్రాధాన్యత కలిగిన సమావేశంలో ఎంత వరకు ప్రజాసమస్యలు చర్చకు వస్తాయో, వాటిపై అర్థవంతమైన చర్చ ఎంత వరకు జరుగుతుందో వేచి చూడాలి. ప్రధానంగా నిధుల సమస్య వెంటాడుతూనే ఉంది. నిండుకున్న ఖజానాతో ఒక్క అడుగు ముందుకు వేయలేని దయనీయ పరిస్థితిని నగరపాలక సంస్థ ఎదుర్కొంటోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రూపాల్లో గ్రాంట్లు, ఇతర నిధులు రావడం గగనంగా మారింది. వాటి గురించి పోరాడి సాధించే పరిస్థితి ప్రస్తుత పాలకవర్గానికిగానీ, రాష్ట్రంలో అధికారంలో ఉండి, స్థానికంగా

ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న టిడిపికిగానీ లేదని విఎంసి దుస్థితే తేటతెల్లంచేస్తోంది. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్‌కు సంబంధించి ప్రభుత్వం వద్దే ఆగిపోయిన రూ.289 కోట్లు విఎంసికి జమవుతాయో లేదో సందేహంగా మారింది. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.200 కోట్లు, ఎపి గ్రాంట్లు రూ.137 కోట్లు, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.5 కోట్ల మేర విఎంసికి రావాల్సి ఉంది. అలాగే విఎంసి చెల్లించాల్సిన బిల్లులు జాబితా కూడా చాంతాడంత ఉంది. దీంతో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నెలల తరబడి నిలిచిపోయాయి. ఇటీవల నగరంలో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులకు 143.42 కోట్ల రూపాయలు 215 మంది కాంట్రాక్టర్లకు బిల్లులు రూపంలో చెల్లించాల్సి ఉంది. పనులు జరిగి బిల్లులు కానివి ఇంకా రూ.100 కోట్ల వరకు ఉంటాయని అంచనా. దామాషా పద్ధతిలో నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన గ్రాంట్లు, ఇతర నిధులు సకాలంలో విడదల చేయకుండానే, వివిధ అభివృద్ధి పనులకు భారీగా నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర మున్సిపల్ శాఖ ప్రకటనలు గుప్పిస్తోంది. స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ స్కీమ్, రహదారుల అభివృద్ధికి రూ.600 కోట్లు విఎంసికి మంజూరు చేస్తున్నామని ఈ ఏడాది అక్టోబర్ 28న స్టేట్ ఇఎన్‌సి ద్వారా స్టేట్‌మెంట్ వచ్చింది. కానీ నేటికీ ఒక్క పైసా కూడా (మిగతా 2లో)

విఎంసికి నిధులు, గ్రాంట్లు రాబట్టాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించి, ప్రతి అంశంపై సభ్యులు మాట్లాడటానికి అవకాశం కల్పించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ కోరారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో బుధవారం విఎంసిలో ఆపార్టీ ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి కాశీనాథ్ కౌన్సిల్ అజెండా, దాని తీరుతెన్నులు, తదితర అంశాలపై మాట్లాడారు. ఆగిపోయిన నగరాభివృద్ధి, కోట్లాది రూపాయల పెండింగ్ బిల్లులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వివిధ రూపాల్లో రావాల్సిన వందల కోట్ల రూపాయల గ్రాంట్లు, నిధులు, భారీ మొత్తంలో జరుగుతున్న దుబారా ఖర్చులు, అమలుకాని హామీలు, అధిక పన్నుల భారాలు తదితర అత్యంత ప్రాధాన్యత (మిగతా 2లో)

మీడియాతో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్, చిత్రంలో బోయి సత్యబాబు

కృష్ణా, ఎన్‌టిఆర్ డిఇఒలుగా సుబ్బారావు, చంద్రకళ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా), ఎడ్యుకేషన్ (విజయవాడ) : కృష్ణా జిల్లా విద్యాధికారిగా యువి సుబ్బారావును, ఎన్‌టిఆర్ జిల్లా విద్యాధికారిగా చంద్రకళను నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం కృష్ణాజిల్లా విద్యా శాఖాధికారిగా పనిచేస్తున్న పివిజె రామారావును గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపల్‌గా బదిలీ చేశారు. పల్నాడు జిల్లా ఇన్చార్జి విద్యాశాఖాధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. సుబ్బారావు ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన గతంలో బందరు ఉప విద్యాశాఖాధికారిగా విధులు నిర్వహించారు. సుబ్బారావు స్థానంలో ఎన్‌టిఆర్ జిల్లా డిఇఒగా చంద్రకళ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె గుంటూరు జిల్లా బోయపాలెం డైట్ కళాశాల ప్రిన్సిపాల్, పల్నాడు డిఇఒగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

ఆహ్లాదపరిచిన రుక్మిణి గాత్ర కచేరీ

విజయవాడ : తిరుచిరాపల్లికి చెందిన ప్రఖ్యాత వాగ్గేయకారిణి టి.రుక్మిణి గాత్ర కచేరీ ప్రేక్షకుల్ని ఎంతగానో ఆహ్లాదపరిచింది. "బ్రహ్మశ్రీ" పారుపల్లి రామక ష?య్య పంతులు 142వ జయంతి మహెూత్సవాల ముగింపు సందర్భేగా మంగళవారం రాత్రి స్థానిక గాంధీనగర్ వి.హెచ్. గ్రంథాలయంలో జరిగిన కచేరీని ప్రేక్షకులు మైమరచి ఆనందించారు. ప్రఖ్యాత కీర్తనల రచయిత.. దశ దిశల ఖ్యాతినొందిన ఊతుక్కాడు వేంకటకవి విరచిత– ఆనంద నర్తన.. (నట), గురుపదార.. (అభోగి), మాధవ హ ది.. (కళ్యాణి– భాగం), సుందర నటరాజన్.. (ఖర హర ప్రియ), గంభీర నాదయోదు.. (ఆనంద భైరవి), స్వాగతం.. (మోహన) కామాక్షి (నవ వర?ం.. మధ్యమావతి పల్లవి, అను పల్లవి) ఇత్యాది కీర్తనలను ప్రేక్షక జనరంజకంగా ఆలపించిన ఆ విఖ్యాత వాగ్గేయకారిణికి హేమాద్రి చంద్రకాంత్ వయోలిన్ పై, కె. ఆదినారాయణ శర్మ మ దంగంపై అదుతే సహకారం అందించారు.

ఆకట్టుకున్న "స్వరార్చన"..

విజయవాడ : డీజే రాము (సౌండ్స్) ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి గాంధీనగర్ కౌతా పూర్ణానందం కళా వేదికపై "స్వరార్చన ఆర్కెస్ట్రా" ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ప్రముఖ వాస్తు సిద్ధాంతి తల్లపురెడ్డి శ్రీనివాసరెడ్డి (గెస్ట్), కారుమంచి రాజు, లక్ష్మణ్ నాయక్, నాగేంద్ర, రాయరాజు, స్వాతి మల్లాది, అయ్యప్ప, శోభారాణి, రంజానీ, మీనాకుమారి, బ్రహ్మం తదితర ఔత్సాహిక గాయనీ గాయకులు పాడిన సినిమా పాటలు ప్రేక్షకుల్ని అలరించాయి. సూర్య ట్రాక్స్ సమకూర్చారు. చిట్టిబాబు, ప్రసూనా రామన్ తదితరులు కూడా పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

విఎంసికి నిధులు, గ్రాంట్లు రాబట్టాలి

కలిగిన అంశాలను అటు అధికార వైసిపి, ఇటు ప్రధాన ప్రతిపక్షం టిడిపి బుధవారం జరిగే కౌన్సిల్‌లో చిత్తశుద్ధితో సమగ్రంగా చర్చించాలని డిమాండ్ చేశారు. మరో మూడు మాసాల వ్యవధిలో కౌన్సిల్ ముగుస్తున్న తరుణంలో కూడా అనేక ప్రజాసమస్యలు ఎదురుచూస్తూనే ఉన్నాయని పేర్కొన్నారు. వివిధ రకాల పన్నుల భారాలతో సతమతమవుతున్న నగర ప్రజలపై మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా 198వ జీఓ ద్వారా 20 శాతం మేర ఆస్తి పన్ను రాబట్టాలని రాష్ట్ర మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆదేశాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రీ మోడల్ చేసుకున్న భవనాలపై ఆస్తి పన్ను పెంచాలనే ప్రభుత్వం నిర్ణయించడం దారుణమన్నారు. ప్రస్తుతం వసూలు చేస్తున్న 15 శాతం పన్ను చాలదన్నట్లుగా మరో ఐదు శాతం అదనంగా ఆస్తి పన్ను వసూలు చేయాలని నిర్ణయించడం టిడిపి ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడమే అవుతుందన్నారు. ఉద్యోగుల డిఎ చెల్లింపులో 3.32 శాతం వేతనాల్లో జమ చేస్తూ, ఇచ్చిన ఎరియర్ బిల్లులు మూడు వాయిదాలు చెల్లించాలని పేర్కొనడం దారుణమన్నారు. దీనిని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. టైమ్ స్కేల్స్ ఉద్యోగులకు సంబంధించిన హెచ్‌ఆర్ఎ, ఇంక్రిమెంట్లు, సిసిఎ ద్వారా చెల్లించాల్సిన బిల్లులు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. కోర్టు సూచనల ప్రకారం టైమ్ స్కేల్ ఎంప్లాయీస్‌కు ఇవ్వాల్సిన సుమారు రూ.10 లక్షలకుపైగా మొత్తాన్ని ఇవ్వకపోవడం దారుణమన్నారు. రాణిగారితోట వద్ద సబ్–వే, కృష్ణలంక జాతీయ రహదారిపై పలు సబ్–వేల నిర్మాణాలు సత్వరమే చేపట్టి, ప్రమాదాలను నివారించే విధంగా గతంలోనే కౌన్సిల్ చేసిన తీర్మానాలను అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అర్బన్ ప్రాంతంలో ఇస్తామన్న రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. రాజకీయ సభలకు వస్తేనే రుణాలు మంజూరు అవుతాయని, లేకపోతే లేదని డ్వాక్రా సంఘాల సభ్యులను, యానిమేటర్లను అధికారపక్షం బెదిరించడం దారుణమన్నారు. రంగుమారిన, కాలుష్యంతో కూడిన నీటిని తాగడం వలన నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇటీవల కాలంలో పలు రకాల జబ్బుల బారిన పడ్డారని తెలిపారు. మంచినీటి టెస్టింగ్ ల్యాబ్‌ను విజయవాడలో కూడా ఏర్పాటు చేయాలని కోరారు. 60 ఏళ్లు దాటాయనే సాకుతో 184 మంది డ్వాక్వా సంఘాల కార్మికులను ఎటువంటి బెనిఫిట్స్ ఇవ్వకుండానే ఇంటి దారి పట్టిస్తున్నారని విమర్శించారు. అయితే వారి స్థానంలో సంబంధిత కుటుంబ సభ్యులను పనిలోకి తీసుకునేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ చర్యలు తీసుకుంటున్నా టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి అడ్డుతగులుతుండటం శోయనీయమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధికార టిడిపి అనుయాయులకు ఇప్పించుకునేందుకు అధికారులపై వత్తిడి తీసుకొస్తున్నారని విమర్శించారు. రూ.461 కోట్ల స్ట్రామ్ వాటర్ డ్రైయినేజీ స్కీమ్ కోసం విఎంసికి మంజూరైన నిధుల్లో నేటికీ రూ.289 కోట్లు విఎంసికి జమ కాలేదన్నారు. ఫలితంగా స్కీమ్ మధ్యలోనే ఆగిపోయిందని, దీని వలన ఏ చిన్నపాటి వర్షం వచ్చినా నగరం చెరువును తలిస్తోందని అన్నారు. ఇప్పటికయినా ఈ నిధులను రాబట్టి స్కీమ్‌ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

నిండుకున్న ఖజానా

ప్రభుత్వం నుంచి రాలేదని విఎంసి రికార్డులే విధితం చేస్తున్నాయి. మరోవైపు విఎంసికి ఇవ్వాల్సిన గ్రాంట్లు మంజూరు చేయకుండా, విఎంసి ఆస్తులను తనఖా పెట్టి బ్యాంక్‌ల ద్వారా రుణాలు తీసుకొని, పెండింగ్ బిల్లులు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత సలహాలివ్వడం సర్వసాధారణమైందని అంటున్నారు. నిధుల సమస్యతో నగర వ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనులు ఏళ్ల తరబడి శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి పెండింగ్ నిధులు తెప్పించే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు లేకపోలేదు. విజయవాడ ఎంపి, ఎంఎల్‌ఎలుగానీ విఎంసి గురించి పట్టించుకోవడం లేదని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు విఎంసి ఖజానాను గుల్ల చేసే రీతిలో దుబారా ఖర్చు పెరిగిపోతోంది. ప్రతి శాఖలో పెరిగిపోతున్న అవినీతికితోడు అధికార, ప్రధాన ప్రతిపక్ష కార్పొరేటర్లు విజ్ఞాన యాత్రల పేరుతో ఏడాదిలోనే రెండుసార్లు వివిధ రాష్ట్రాలకు వెళ్లడం వంటివి తలకు మించిన భారంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలోనే విజయవాడ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందనే చర్చ జరుగుతోంది. బుధవారం జరిగే కౌన్సిల్‌లో ఎంత వరకు వీటన్నింటిపై చర్చ జరుగుతుందో వేచిచూడాల్సిందే.

'ఉపాధి'కి ఎసరు

నాగరాజు ఖాతాలో రూ.3 వేలకు పైగా జమ కావాలి. జిల్లావ్యాప్తంగా పరిశీలించినప్పుడు వేలాది మంది జాబ్ కార్డుదారులకు రూ.3 కోట్లా 24 లక్షల 84 వేల 519 ఉపాధి పనులు చేసిన కార్మికుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది.

కృష్ణాజిల్లాలో ఉపాధి హామీ చట్టం కింద 2 లక్షల 17 వేల 538 జాబ్ కార్డులున్నాయి. ఆయా కుటుంబాలకు సంబంధించి 3 లక్షల 81 వేల 935 మంది పనులు చేస్తున్నారు. వ్యవసాయంలో ఆధునిక యంత్రాలు ప్రవేశించడం, ఆక్వా చెరువుల విస్తీర్ణం పెరిగిపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో పేదలు ఎక్కువ మంది ఉపాధి పనులకు వెళుతున్నారు. రెక్కాడితేగానీ డొక్కాడని లక్షల మంది పేదలు ఉపాధి వేతనాలు కోసం నెలల తరబడి ఎదురు చూడాల్సి వస్తోంది. ఈ ఏడాది జూన్ – డిసెంబర్ మధ్య కాలంలో ఆరు నెలలుగా వేతనాలను ప్రభుత్వం జమ చేయలేదు. వేతనాల కోసం కార్మికులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అదిగో వస్తాయి.. ఇదిగో వస్తాయని అధికారులు చెబుతున్నారే తప్ప ఎప్పుడు వస్తాయో స్పష్టంగా చెప్పలేకపోతున్నారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రల్లో భాగంగానే ఉపాధి పనులకు ఏటా బడ్జెట్‌లో నిధులు కుదిస్తోందని, కార్మికులకు నెలల తరబడి వేతనాలు పెండింగ్ పెడుతోందనే ఆరోపణలు వినవస్తున్నాయి.

డాక్యుమెంట్స్ పోయినవి

విజయవాడ, పటమట, తోటవారివీధి డో.నెం - 70-2-3/3 లో నివసిస్తున్న నీలి రమణ గారి భార్య నీలి రంగ లక్ష్మికు చెందిన స్థలం ఒరిజనల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్ 10295/2022 మరియు నీలి రమణ గారి కుమారుడైన నీలి కిరణ్‌కుమార్ కు చెందిన స్థలం ఒరిజనల్ రిజిష్టర్డ్ డాక్యుమెంట్ నెం 4798 / 2020 గలది ఇంటి దగ్గర నుండి పటమట సెంటర్ లోని జిరాక్స్ సెంటర్‌కు వెళ్ళుమార్గమధ్యలో డాక్యుమెంట్స్‌పోయినవి దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబరు నందు సంప్రదించగలరు.

9182 187 186

IN THE COURT OF THE ADDITIONAL JUNIOR CIVIL JUDGE (JUNIOR DIVISION) AT GUDIVADA
IA 192/2025 in O.S 356/2024

Between:
State Bank of India, Nehruchowk Branch, Gudivada Rep by it□s Branch Manager ...Plaintiff

And

1)M/s Vijaya Lalitha Fancy and General Stores Rep by it□s Properietor Parisa Swarna Leela, R/o D.No.3/VLT, Bantumilli Road, Gudivada Town, Krishna District, Gudivada JCJC
2) Parisa Swarna Leela W/o. Uday Kiran, Proprietor of M/s Vijaya Lalitha Fancy and General Stores R/o D.No.3/VLT, Bantumilli Road, Gudivada Town, Krishna District, Gudivada JCJC ...Defendants

పై నంబరు దావాలో శ్రీకోర్టు వారి ఆర్డర్ ప్రకారం పైన పేర్కొన్న ప్రతివాదులకు సమన్లు పేపరు ప్రకటన ద్వారా అమలు పరచుటకు పై నంబరు దావాను శ్రీకోర్టు వారు ది.06-01-2026(మంగళవారం) తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు తేదీన పైన పేర్కొన్న ప్రతివాదులు స్వయంగా గాని న్యాయవాది గారి ద్వారా గాని వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో పై తేదీ అనగా ది.06-01-2026 తేదీన హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల పరోక్షమందు వారికి వ్యతిరేకముగా తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(పై కోర్టు వారి ఆర్డర్ ప్రకారం)

గుడివాడ,
ది.10-12-2025

ఇట్లు
ఎన్.బెంజమెన్, అడ్వకేట్.
గుడివాడ. 9440740022

IN THE COURT OF THE IIND ADDL. DISTRICT JUDGE, AT VIJAYAWADA
I.A. 594/2025 in AS / 2025

Between :
Yarlagadda Krishna Murthy ... Petitioner / Appellant

And

C.B. Prasad Baru @ Baru Prasad, S/o Bappayya, R/o D.No. 54-20-2, Colony 2nd Road, Bharathi Nagar, Opp. Vinayak Theatre, Vijayawada, NTR District.

ఈ నెంబరు అప్పీల్ సదరు రెస్పాండెంట్‌కు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిన అందుకొనక పోవుటచే పై కోర్టువారు పేపర్ పబ్లికేసన్ ఆర్డర్ పాస్ చేసివున్నారు. సదరు రెస్పాండెంట్ ది. 30-12-2025 ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలున్న తెలుపుకొన వలను.లేనియెడల వారి పరోక్షమున ఐ.ఎ. 594/2025 తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

వాయిదాతేది : 30-12-2025

డా॥ డి.వి.రమణారెడ్డి,
పి.శ్రీనివాసరావు,
అడ్వకేట్స్, విజయవాడ.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE & CJM AT HOSAPETE
MVC NO.803/2023

Rajasab. ...Petitioner
V/s
Venkateshwara Rao & others. ...Respondents

To,
Cause Notice Under Order V Rule 20 of C.P.C

Respondent No.2:
Lingam Chandra Venkata Kishor
S/o Brahmaiah, aged about 45 years,
owner of the Bus Bearing No. AP-39 TB-3255,
R/o 54-13-42/2, Srinivasa Bank Colony,
Vijayawada District,
Andra Pradesh State Pin_520008)

WHEREAS the above named Petitioner have filed the above case against you for Claiming compensation injuries sustained him in RTA.

You are hereby cause Notice to appear before this court in person or by a pleader to answer the above case on 12.01.2026 the day fixed for hearing at 11-00 A.M. to answer all claim.

Given under my hand and seal of this court on this 5th day of December 2025

By order of the court.

Sheristedar
Principal Senior Civil Judge &
JMFC, Hosapete,

From,
Prakash
Gopal Reddy,
Advocate, Hosapete-583201
Advocae for Petitioners

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE & CJM AT HOSAPETE
MVC NO.802/2023

B. Hanumanthappa & Another. ...Petitioner
V/s
Venkateshwara Rao & others. ...Respondents

To,
Cause Notice Under Order V Rule 20 of C.P.C

Respondent No.2:
Lingam Chandra Venkata Kishor
S/o Brahmaiah, aged about 45 years,
owner of the Bus Bearing No. AP-39 TB-3255,
R/o 54-13-42/2, Srinivasa Bank Colony,
Vijayawada District,
Andra Pradesh State Pin_520008)

WHEREAS the above named Petitioner have filed the above case against you for Claiming compensation injuries sustained him in RTA.

You are hereby cause Notice to appear before this court in person or by a pleader to answer the above case on 12.01.2026 the day fixed for hearing at 11-00 A.M. to answer all claim.

Given under my hand and seal of this court on this 5th day of December 2025

By order of the court.

Sheristedar
Principal Senior Civil Judge &
JMFC, Hosapete,

From,
Prakash
Gopal Reddy,
Advocate, Hosapete-583201
Advocae for Petitioners

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE & CJM AT HOSAPETE
MVC NO.804/2023

Malappa. ...Petitioner
V/s
Venkateshwara Rao & others. ...Respondents

To,
Cause Notice Under Order V Rule 20 of C.P.C

Respondent No.2:
Lingam Chandra Venkata Kishor
S/o Brahmaiah, aged about 45 years,
owner of the Bus Bearing No. AP-39 TB-3255,
R/o 54-13-42/2, Srinivasa Bank Colony,
Vijayawada District,
Andra Pradesh State Pin_520008)

WHEREAS the above named Petitioner have filed the above case against you for Claiming compensation injuries sustained him in RTA.

You are hereby cause Notice to appear before this court in person or by a pleader to answer the above case on 12.01.2026 the day fixed for hearing at 11-00 A.M. to answer all claim.

Given under my hand and seal of this court on this 5th day of December 2025

By order of the court.

Sheristedar
Principal Senior Civil Judge &
JMFC, Hosapete,

From,
Prakash
Gopal Reddy,
Advocate, Hosapete-583201
Advocae for Petitioners

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE & CJM AT HOSAPETE
MVC NO.849/2023

Suguresha. ...Petitioner
V/s
Venkateshwara Rao & others. ...Respondents

To,
Cause Notice Under Order V Rule 20 of C.P.C

Respondent No.2:
Lingam Chandra Venkata Kishor
S/o Brahmaiah, aged about 45 years,
owner of the Bus Bearing No. AP-39 TB-3255,
R/o 54-13-42/2, Srinivasa Bank Colony,
Vijayawada District,
Andra Pradesh State Pin_520008)

WHEREAS the above named Petitioner have filed the above case against you for Claiming compensation injuries sustained him in RTA.

You are hereby cause Notice to appear before this court in person or by a pleader to answer the above case on 12.01.2026 the day fixed for hearing at 11-00 A.M. to answer all claim.

Given under my hand and seal of this court on this 5th day of December 2025

By order of the court.

Sheristedar
Principal Senior Civil Judge &
JMFC, Hosapete,

From,
Prakash
Gopal Reddy,
Advocate, Hosapete-583201
Advocae for Petitioners

మట్టి ఖర్చులకు సాయం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: పిఎసిఎస్ సభ్యురాలు అడప వెంకట రమణమ్మ మట్టి ఖర్చుల నిమిత్తం వాడపాలెం పిఎసిఎస్ ఛైర్మన్ దారపురెడ్డి వీరాంజనేయ ప్రసాద్ (చంటి బాబు) ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు రూ.10 వేలు డిసిఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గళ్ల తిమోతి, నగర అధ్యక్షుడు గడ్డంరాజు, మార్కెటింగ్ యార్డ్ వైస్ ఛైర్మన్ చిల్లంకుర్తి పిచ్చేశ్వరరావు, సీతారామయ్య, ఘంటసాల బుజ్జి,మాదాసు నాగరాజు, యానాదిరావు, పాల్గొన్నారు. అలాగే వాడపాలెం గ్రామంలో తుఫాన్ వల్ల ఇల్లు కోల్పోయిన ఎర్రబోతు ఆంజనేయులుకు సహాయం అందించారు.

డ్రైనేజీ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-బంటుమిల్లి: మల్లంపూడి హైస్కూల్‌కు డ్రైనేజీ మార్గం లేక స్కూలు విద్యార్థులు, ఉపాధ్యాయులు అవస్థలు పడేవారు. వర్షం పడితే స్కూలు ఆవరణ మోకాళ్ల లోతు నీటితో నిండిపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఇటీవల డ్రైనేజీ తవ్వుటకు ప్రయత్నించగా ఆ పరిసర ప్రాంత ఇంటి యజమానులు అడ్డుకుని అభ్యంతరం చెప్పడంతో స్కూలు హెచ్‌ఎం అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు రంగంలోకి దిగి డ్రైనేజీ ప్రాంతాన్ని గుర్తించి, డ్రైనేజీని తవ్వించడంతో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మత్స్యకారుల ఆదాయం పెంపే లక్ష్యం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: మత్స్యకార రైతు ఉత్పత్తిదారుల సంస్థల నికర ఆదాయం పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం నాగాయలంక మండలం సంగమేశ్వరం గ్రామానికి చెందిన మెరైన్ ఫిషర్ మాన్ కో- ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు వల్లభనేని భిక్షంకు ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద యాజమాన్య ఖర్చుల కోసం రూ.2.54 లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో సంగమేశ్వరం గ్రామ ప్రముఖులు నాగరాజు, మత్స్య శాఖ ఏడి ప్రతిభ, ఎఫ్‌డిఓ వానపల్లి సత్యనారాయణ, నాయుడు సాంబశివరావు పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో ధాన్యాన్ని కొంటాం : యార్లగడ్డ

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో రైతు సేవా కేంద్రం, రైస్ మిల్లును ఆకస్మికంగా సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను నష్టాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులను ఇబ్బంది పెట్టవద్దని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గూడపాటి తులసీమోహన్, నాయకులు మాదల సాంబశివరావు, తహసీల్దార్ శివయ్య, ఎంపిడిఓ టి.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-మొవ్వ: సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం మొవ్వ పంచాయతీ ఆఫీస్ వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఒడుగు గంగాధరవరప్రసాద్, సిఐటియు మండల కన్వీనర్ కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, శీలం కాటయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనశ్రీ పిలుపునిచ్చారు. చిన్నాపురం పిహెచ్‌సి సెంటర్లో ఆశ వర్కర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన పోరాటాలు సిఐటియు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మచిలీపట్నం మండల కన్వీనర్ సిహెచ్ జయరావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

కృష్ణాజిల్లా జడ్జిగా స్నేహ

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: మచిలీపట్నంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పని చేస్తున్న బండ్ల స్నేహ జిల్లా జడ్జిగా ఎంపికయ్యారు. సోమవారం విడుదలైన జిల్లా జడ్జి ఫలితాల్లో స్నేహ ఎంపికైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఘంటసాల గ్రామానికి చెందిన వేమూరి ప్రసాదరావు (షావుకారు),

మాజీ ఎంపిపి వేమూరి రజనీకుమారిల కోడలు, విజయవాడకు చెందిన ప్రముఖ న్యాయవాది బండ్ల సాంబశివరావు కుమార్తె స్నేహ న్యాయవాద వృత్తిలో రాణిస్తూ జిల్లా జడ్జిగా ఎంపికవ్వడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

కరాటేలో ఎంఎంఎం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పామర్రు: ఈ నెల 7న గుంటూరులోని ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన 23వ జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో పామర్రు ఏఎంఎం హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు వరించాయి. అండర్ 14 కటా బాలురు, బాలికల విభాగంలో డివి కార్తీక్, సిహెచ్ త్రినాధ షణ్ముఖ, పి మణికంఠ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం పొంది ప్రశంసా పత్రం అందుకున్నారు. వీరితోపాటు మరో ఆరుగురు విద్యార్థులు ద్వితీయ స్థానంలో గెలుపొంది వెండి పతకంతో పాటు ప్రశంస పత్రాలు పొందారు. కరాటే మాస్టర్ రామకృష్ణను ఎఎంఎం హైస్కూల్ కరస్పాండెంట్ పూర్ణచంద్ర రెడ్డి, ప్రిన్సిపాల్ శామ్యూల్ అభినందించారు.

పిహెచ్‌సిలో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-పామర్రు: నిమ్మకూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.యుగంధర్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం రికార్డులను ఆయన పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఆ సమయంలో అక్కడ ఉన్న రోగులతో కూడా మాట్లాడి వారికి అందుతున్న సేవలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కె.చరణ్ తేజ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కొండలమ్మ హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: వేమవరం గ్రామంలోని కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలోని హుండీలను మచిలీపట్నం, భోగిరెడ్డిపల్లి కార్యనిర్వహణాధికారి, అరుణ పర్యవేక్షణలో దేవస్థానం ఛైర్మన్ ఈడే మోహన్, ధర్మకర్తల మండలి సభ్యులు తూము రాజ్యలక్ష్మి, ముంగం ఆంజనేయులు, నూతలపాటి లక్ష్మి పావని, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం లెక్కించారు. 45 రోజులకు మొత్తం రూ.16,58,075, ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుడివాడ: స్థానిక గౌరీశంకరపురంలోని ట్యాక్సీ స్టాండ్ రోడ్డు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్‌డిపి నిధులు రూ.99.09 లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్డు, నూతన డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. ప్రధాన రహదారులు పనులు పూర్తి అయిన తర్వాత అంతర్గత రహదారులను కూడా వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు, ఆర్యవైశ్య రాష్ట్ర కార్పొరేషన్ ఉపాధ్యక్షులు గోకవరపు సునీల్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, టిడిపి పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

ప్రజాశక్తి-మొవ్వ: చినముత్తేవి జిల్లా పరిషత్ హైస్కూల్లో దేవన బోయిన సత్యవతి జ్ఞాపకార్థం కుమారుడు, కోడలు శ్రీనివాసరావు, సుభాషిని యుటిఎఫ్ స్టడీ మెటీరియల్‌ను 24 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పామర్తి శ్రీనివాసరావు, యూటీఎఫ్ మండల గౌరవాధ్యక్షులు కనగాల బ్రహ్మం, ఆడిటర్ పాగోలు రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి మత్తి రత్నగిరి పాల్గొన్నారు.

134 మందికి నేత్ర పరీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు: మండలంలోని తేలప్రోలు ఉషా రామా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నారాయ్య అప్పారావుపేటలో మంగళవారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని పొట్టిపాడు శంకర్ నేత్రాలయ సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 134 మందికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి.శ్రీహరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ డిఫెన్స్‌పై బాలికలకు శిక్షణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ బాలికల్లో ప్రతికూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆర్. కుముదిని సింగ్ అన్నారు. జిల్లాలోని 184 పాఠశాలల్లో కొనసాగుతున్న ఈ శిక్షణ కార్యక్రమ పర్యవేక్షణలో భాగంగా ఆమె మంగళవారం చింకలపూడి పాండురంగ హైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె, సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి, ఆపదస్థితుల్లో స్వీయరక్షణకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉత్సాహంగా నేర్చుకోవాలని బాలికలకు సూచించారు. కార్యక్రమంలో జీసీడీఓ జి. సీతామహాలక్ష్మి, సెక్టోరల్ ఆఫీసర్లు పద్మజా, ఏడుకొండల, ప్రధానోపాధ్యాయుడు జి.వెంకటేశ్వరరావు, ట్రైనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

12న గన్నవరం బాలోత్సవం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం): ఈ నెల 12వ తేదీ శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో గన్నవరం నాల్గో బాలోత్సవం నిర్వహిస్తున్నట్లు బాలోత్సవం కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నే వెంకట్రావు తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి బాలోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. బాలోత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి కర్రా వరప్రసాద్ మాట్లాడుతూ అకడమిక్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ నెల 10లోపే పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని పార్వతి తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో నగదు గోల్‌మాల్‌పై బాధితుల ధర్నా

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఉంగుటూరు మండల కేంద్రంలోని పోస్టాఫీసులో పేద ప్రజలు దాచిపెట్టిన సుమారు కోటి రూపాయలకు పైగా డబ్బు పోస్టాఫీసు సిబ్బంది దోచుకున్నారన్న ఆరోపణలపై బాధితులు ధర్నా నిర్వహించారు. పోస్టుమాస్టర్ దేవేందర్ రావు, పోస్ట్‌మ్యాన్ శేఖర్ కలిసి వివిధ సేవింగ్స్ ఖాతాల్లో దాచి పెట్టుకున్న నగదును అక్రమంగా దోచుకున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా న్యాయం చేయాలని గన్నవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బివి శివప్రసాద్‌కు బాధితులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టివి లక్ష్మణస్వామి, మండల కార్యదర్శి అజ్జీర వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పవన్‌కుమార్, బాధితులు లక్ష్మి, భవాని, చంద్రమ్మ, కళ్యాణి, మల్రావు రంగారావు, పనస గంగమ్మ, చందాక పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి సెంటర్ ప్రాంతంలో గుడి ఎదురుగా ఆటో స్టాండ్ కొనసాగుతుందని, దానికి రక్షణ లేకుండా పోయిందని, ఆటో స్టాండ్‌కి రక్షణ కల్పించాలని కోరుతూ సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.పోల్‌నాయుడు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు మోపిదేవి సెంటర్లో మంగళవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని, తమకు రక్షణ కల్పించాలని, తమ ఆటోలకు స్టాండ్ సౌకర్యం కల్పించాలని, పోలీసుల వేధింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరీముల్లా, మండల కార్యదర్శి సిహెచ్.రాజశేఖర్, ఆటో సంఘ అధ్యక్షులు ఆరేపల్లి పరమేశ్వరరావు, ఉపాధ్యక్షులు బండికోళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: భారతదేశం ప్రపంచంలో నాల్గవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తరుణంలో విద్యార్థులు యువత ఆర్థిక సంస్థల గురించి పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవడం అవసరమని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఉద్బోధించారు. అంతర్జాతీయ సహకార సంవత్సరం పురస్కరించుకుని మంగళవారం విశ్వవిద్యాలయ కామర్స్, మేనేజ్మెంట్ విభాగం, ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యములో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. యువత సహకార రంగంలో భాగస్వామ్యం కావలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అధ్యక్షులు జేవి సత్యనారాయణమూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణారావు, కామర్స్, మేనేజ్మెంట్ విభాగం అధిపతి డా ఎం.శ్రావణి, డైరెక్టర్ ఆచార్య అంజయ్య, కృష్ణా విశ్వవిద్యాలయం రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, బ్యాంక్ డైరెక్టర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

26న పోస్టల్ డాక్ అదాలత్

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్: భారతీయ తపాలా శాఖ విజయవాడ రీజియన్ కార్యాలయం ఉత్తర్వుల మేరకు ఈ నెల 26వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మచిలీపట్నం పోస్టల్ సూపరిండెంట్ కార్యాలయంలో పోస్టల్ డాక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షణ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. తపాలా శాఖ అందిస్తున్న సేవలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులుంటే వ్యక్తిగతంగా హాజరు కాలేని వారు 24వ తేదీలోపు తమ సమస్యలను లేఖ ద్వారా పంపించవచ్చని తెలిపారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-ఘంటసాల: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల బాపట్ల వారు జాతీయ సేవ పథకంలో భాగంగా ఘంటసాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ వైద్యులు ప్రమోద్, రేపల్లె నుండి సంజీవని ఎమర్జెన్సీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డా. ఎస్.చలపతి, వారి సిబ్బంది సోని, శ్రవణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా డా.ప్రమోద్, డా.చలపతి రక్తదానం, అవయవదానం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వైస్ ఛైర్మన్ జి.వెంకటరామకృష్ణ, గ్రామ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, డా.సి.సంధ్యారాణి, డా.జి.విజయకుమార్, డా.ఏ.జి.సువర్ణలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా, ఎన్‌టిఆర్ జిల్లా
బుధవారం
10 డిసెంబర్ 2025

ప్రారంభ సభలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండ్రులు

సాంస్కృతిక అంశాల్లో పాల్గొన్న చిన్నారులు

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు

అదరహో అమరావతి బాలోత్సవం...

అట్టహాసంగా 8వ పిల్లల పండుగ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న పిల్లల పండుగ అమరావతి బాలోత్సవం మంగళవారం అట్టహాసంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు సాగే చిన్నారుల పండుగలో ఆరవై అంశాలలో విద్యార్థులు భాగస్వాములు కానున్నారు. విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో అమరావతి బాలోత్సవం 8వ పిల్లల పండుగ చిన్నారుల ఆనందోత్సాహాల నడుమ ప్రారంభమైంది. కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాలోత్సవం ప్రారంభ కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకంతోపాటు అమరావతి బాలోత్సవం పతాకాన్ని మంత్రి ఎగురవేశారు. సిద్ధార్థ కళాపీఠం వేదికకు ప్రకతి ప్రేమికుడు, కోటి మొక్కలు నాటిన వనజీవి పద్మశ్రీ దరిపల్లి రామయ్య జ్ఞాపకార్థం ఆయన నామకరణం చేశారు. కార్యక్రమానికి అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర విభజన అనంతరం అమరావతి బాలోత్సవ ఏర్పాటు ఆవశ్యకత అంశాలను కార్యక్రమానికి వచ్చిన అతిథులతోపాటు ఆహ్వానితులకు తొలి పలుకులుగా అందించారు. ఈనెల 9,10,11 తేదీల్లో మూడు రోజులపాటు నిర్వహించే పిల్లల పండుగలో ఎన్‌టిఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలకు చెందిన 300 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా 15 వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని నిర్వాహకులు వెల్లడించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులనుద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలు ప్రపంచం గర్వించదగ్గ విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. కలలు కనండి - వాటిని సాకారం చేయండి అన్న భారతరత్న అబ్దుల్ కలాం వ్యాఖ్యలను నిజం చేస్తూ విద్యార్థులు జీవితంలో రాణించాలని పేర్కొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు మార్గదర్శకులుగా నిలవాలని ఆకాంక్షించారు. ఇష్టంతో చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన జానపద, సాంప్రదాయ నత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. విద్యార్థులు మట్టి ముద్దలతో వివిధ కళాకతులను అద్భుతంగా మలిచారు. వ్యాసరచన, వ్యక్తిత్వం, కథా రచన, కార్టూనిస్ట్, అంతర్జాలంలో అన్వేషణ, విచిత్ర వేషధారణ, లఘునాటిక దేశభక్తి గీతాలాపనలు, క్లాసికల్ డాన్స్, ఫాన్సీ డ్రస్ వంటి వివిధ అంశాలపై నిర్వహించిన కార్యక్రమాలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో అమరావతి బాలోత్సవం ప్రతినిధులు ఎస్‌పి రామరాజు, పి.మురళీకష్ణ, నాగళ్ల విద్యా కన్నా, బెంగళూరు నవ స్కంద డెవలపర్స్ కే యతిరాజు నాయుడు, బెంగళూరు నైరా ఇన్ఫ్రా హైట్స్ బండి రాజేష్, క్రీడాయ్ అధ్యక్షులు జిఎస్ రామ్మోహన్రావు, క్రీడాయి కార్యదర్శి కే రఘురాం, అమరావతి బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభ సభలో బాలోత్సవం ప్రతినిధులు, అతిథులు

మంత్రి కందుల దుర్గేష్‌ను సత్కరిస్తున్న బాలోత్సవం ప్రతినిధులు

మట్టితో బొమ్మలు

స్టడీ మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని నాగులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు యుటిఎఫ్ రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను ఎంఎన్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ ముప్పిడి నాగేశ్వరరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఈ మెటీరియల్‌ను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు ప్రకాష్, రెడ్డిగూడెం పిఏసిఎస్ అధ్యక్షుడు ఉయ్యూరు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

ప్రజాశక్తి-జి కొండూరు: మండలంలోని చెవుటూరు గ్రామంలో ఆర్ఎస్కే పరిధిలోని పిపిసి నందు ధాన్యం కొనుగోలును పిఏసిఎస్ అధ్యక్షులు ఈమని మురళీకృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, మద్దతు ధరకే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఆర్ఎస్‌కె పరిధిలోని పిపిసిలో అమ్మకాలు జరపాలని ఆయన రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చాట్ల వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి సిహెచ్ సూరిబాబు, అగ్రికల్చర్ అసిస్టెంట్ వీఆర్వో సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : చిల్లకల్లు క్లస్టర్ పరిధిలోని మంగొల్లు పాల సహకార సంఘంలో కృష్ణా మిల్క్ యూనియన్ పరిధిలోని 150 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.2,35,200ల బోనస్ పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు ఎం.నరేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకవర్గ సభ్యులు, పాల ఉత్పత్తి దారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగొల్లు పాల ఉత్పత్తి దారులు, పాలక వర్గం వారు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులకు కృతజ్ఞతలు తెలిపారు.

పిఆర్‌సిని ఏర్పాటు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ప్రభుత్వం పిఆర్‌సి కమిటీని నియమించి 29 శాతం మధ్యంతర భృతిని విడుదల చేయాలని యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని టీచర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ బిల్డింగ్‌లో సోమవారం రాత్రి యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్షులు అల్లిక నరసింహారావు అధ్యక్షతన యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎ.సుందరయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధనేతర పనులు తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ జగ్గయ్యపేట మండల అధ్యక్షునిగా గొర్రెపాటి ముక్తేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా అల్లిక నరసింహారావును ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వివి సుబ్బారావు, సహాధ్యక్షులుగా జివిఎస్‌హెచ్ శేఖర్ రావు, సహాధ్యక్షురాలుగా బి భాగ్యలక్ష్మి, కోశాధికారిగా వి దుర్గాప్రసాద్, కార్యదర్శులుగా ఎం డి మునీర్ బాషా, ఎం దేవదానం, కె వెంకటరత్నం, బి ప్రసాద్, జి నెహెమ్యా, ఏ కవితా రాణి, టి వి సుజాత, ఎస్‌వి నిర్మల, పి శ్రీదేవి, కె విజయలక్ష్మి, ఎస్ గంగాధర రావు, ఎల్ఎండి నాయక్, మండల శాఖ ఆడిటర్ గా డి విద్యాసాగర్ ఎన్నికయ్యారు. జిల్లా కౌన్సిలర్లుగా జి పల్లవి, టి జయసుధ, పి రవికుమార్, సిహెచ్‌ఎస్ఎన్ మూర్తి, డి రత్న ప్రసాద్, ఎన్ ఆర్ పి ఎస్ రెడ్డి, పరసా శ్రీనివాసరావు, టి ప్రసాద్ బాబు, డి సైదులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి జె సుధానంద్ వ్యవహరించారు.

విత్తన, విద్యుత్ సవరణ బిల్లుల ప్రతులు దహనం

ప్రజాశక్తి-మైలవరం : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చే బిల్లుల వల్ల రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని రైతు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రావుల సుబ్బారావు, వజ్రాల వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాత చంద్రగూడెం సెంటర్ వద్ద కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విత్తన, విద్యుత్ సవరణ 2025 బిల్లుల ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఈ బిల్లుల వల్ల కార్పోరేట్లు, ప్రైవేటు వారికే అనుకూలమని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం విత్తన చట్టాన్ని ప్రైవేటుకు అప్పజెప్పాలన్న ఉద్దేశంతోనే పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. ఇదే జరిగితే రైతాంగం తీవ్ర సంక్షోభంలో పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చే బిల్లులకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు సిహెచ్ సుబ్బారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో అరుదైన ఇఎన్‌టి శస్త్రచికిత్సలు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నగరంలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఇఎన్‌టి విభాగంలో ఇటీవల పలు అరుదైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. అతిపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్‌లో మాత్రమే నిర్వహించగలిగే ఈ శస్త్రచికిత్సలను పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ పవన్ కుమార్ విజయవంతంగా పూర్తి చేశారు. సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్‌లో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, హాస్పిటల్ సిఇఒ డాక్టర్ ఆకాశ్ పల్లెం మాట్లాడుతూ.. ఈఎన్టీ సర్జన్ డాక్టర్ పవన్ కుమార్ నేతృత్వంలో అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడం హర్షణీయమని పేర్కొన్నారు. డాక్టర్ పవన్ కుమార్ మాట్లాడుతూ.. పెద్దేశ్వర్ హెల్త్ సెంటర్ ఈఎన్టీ విభాగం ద్వారా గడచిన ఆరునెలల కాలంలో 200 పైగా శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. ఛాతీ భాగంలో గుండె వరకు థైరాయిడ్ వ్యాపించిన 89 ఏళ్ల ఓ వృద్ధురాలికి శస్త్రచికిత్స నిర్వహించామని తెలిపారు. మరో కేసులో.. స్కల్ బేస్ డిఫెక్ట్ రిపైర్ సర్జరీ చేశామని చెప్పారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఈఎన్టీ విభాగంలో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సదుపాయాలతో ప్రపంచ శ్రేణి చికిత్సలు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు.

జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : జంక్ ఫుడ్ తీసుకుంటే అనారోగ్యం పాలవుతారని, విద్యార్థులు ఎవరు బయట దొరికే ఆహార పదార్థాలకు సాధ్యమైనంత దూరంగా ఉండాలని ఆరోగ్య, వ్యక్తిత్వ నిపుణురాలు ఎన్.ఉషా కిరణ్ సూచించారు. ఏ.కొండూరు మండలం కోడూరు మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జంక్ ఫుడ్ తీసుకోవటం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలపై ఆమె విద్యార్థులకు వివరించారు. జంక్ ఫుడ్‌లో శరీరానికి ఉపయోగపడే విటమిన్లు వంటివి ఉండవని, నూనె, ఉప్పు, కారం ఎక్కువగా ఉంటాయని, వీటిని తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.రాంప్రదీప్, ఉపాధ్యాయులు వి.తేజస్విని, వి.జయశ్రీ పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి : వైసిపి

ప్రజాశక్తి-కంచికచర్ల : పత్తి, అపరాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని మార్కెట్ యార్డ్ అధికారులకు వినతి పత్రం అందజేసేందుకు మంగళవారం కంచికచర్ల యార్డుకు వచ్చిన విచ్చేసిన మొండితోక జగన్ మోహన్ రావు పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ప్రభుత్వంపై, పోలీసుల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు సమస్యలపై మాట్లాడటానికి వెళితే పోలీసులతో అడ్డుకుంటారా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొద్ది సేపటికి యార్డులోకి పోలీసులు అనుమతి ఇవ్వడంతో యార్డులోని రైతులతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను, యార్డులో పత్తి కొనుగోలు చేయక పోవటాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం స్పందించి రైతులు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని, సిసిఐ నిబంధనలు సడలించి రైతుల నుండి పత్తి మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మండల పరిషత్ ఉపాధ్యక్షులు బండి మల్లికార్జున్ రావు, మాజీ యార్డ్ చైర్మన్లు ఆవుల రమేష్ బాబు, కాలవ పెదబాబు, మహమ్మద్ మస్తాన్, మాజీ ఎంపీపీ పాటిబండ్ల హరి జగన్నాధరావు, పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన

జగ్గయ్యపేట: ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి తలపెట్టిన కోటి సంతకాల సంతకాల సేకరణకు జగ్గయ్యపేట నియోజకవర్గంలో అనూహ్య స్పందన లభించిందని ఆ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయంలో మంగళవారం పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోటి సంతకాల సేకరణతో చంద్రబాబు సర్కారు నిర్ణయం తప్పని తేలిపోయిందన్నారు.

తిరువూరు : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి విశేష స్పందన వస్తోందని వైసిపి తిరువూరు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ నల్లగట్ల స్వామి దాస్ అన్నారు. తిరువూరు పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్, చీరాల సెంటర్ తదితర ప్రాంతాల్లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా స్వామిదాసు తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకణను ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటు ద్వారా కూటమి ప్రభుత్వానికి బుద్ధిచెప్తారన్నారు.

హెల్మెట్ వినియోగంపై అవగాహన

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు హెల్మెట్ ధరించండి.. ఇంటికి క్షేమంగా వెళ్ళండి అని హెల్మెట్‌పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిలక్, సీఐ వైవిల్ నాయుడు పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన సమయంలో ప్రాణ నష్టం జరగకుండా ఉంటుందని, దీన్ని గ్రహించి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏసిపి తిలక్ మాట్లాడుతూ హెల్మెట్ లేని సమయంలో ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం కారణంగా విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయరి తెలిపారు. విధిగా హెల్మెట్లు ధరించాలంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ట్రాఫిక్ పోలీసులు, ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామ ఎస్ఐగా మహతి

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పోలీస్ స్టేషన్‌కి ఎస్ఐలుగా మహతి, సూర్య వంశీ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నూతన మహిళా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన మహతి సిఐ వైవిఎల్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు.

రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామలో రహదారుల నిర్మాణానికి రూ.8.70 కోట్ల నిధుల మంజూరు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ నుంచి జీఓ విడుదలైందని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ మూడు మండలాల్లో కీలక రహదారుల అభివృద్ధికి నిధుల మంజూరుకు జిఓ విడుదల కావడంతో నియోజకవర్గ అభివృద్ధికి మరో అడుగు పడిందని తెలిపారు.

మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కొండపల్లి మున్సిపాలిటీలో రిటైర్ అయిన 12 మంది వారి పిల్లలకు, మరణించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు, కరోనా సమయంలో పని చేసిన అదనపు 15 మంది కార్మికులకీ ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరత్నంకు మున్సిపల్ కార్మికులు, యూనియన్ నేతలు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి యం మహేష్ మాట్లాడుతూ. కొండపల్లి మున్సిపాలిటీలో గత నెలలో 12 మంది కార్మికులు రిటైర్డ్ అయ్యారని, మరో ముగ్గురు పనిచేస్తూనే మరణించారని తెలిపారు. కరోనా సమయంలో 15 మంది అదనపు సిబ్బందితో పని

చేయించుకొని నేటికీ రూ.5 లక్షలు పెండింగ్ బిల్లులు ఇవ్వలేదని, వారికి ఉద్యోగ అవకాశం కల్పించలేదని తెలిపారు. ఉద్యోగం నుండి రిటైర్డ్ అవుతున్న కార్మికుల కుటుంబాలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో రిటైర్డ్ అయిన, మరణించిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులకురిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ కోశాధికారి నవీన్, ఉపాధ్యక్షులు అప్పారావు, దేవుళ్ళు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు పురిటిగడ్డ విద్యార్థులు

ప్రజాశక్తి-చల్లపల్లి: చల్లపల్లి మండలం పురిటిగడ్డ జడ్పీహైస్కూల్ ప్లస్ విద్యార్థులు యోగ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2026లో పాల్గొననున్నారు. ఉయ్యూరులో గతంలో నిర్వహించిన యోగా పోటీలలో హైస్కూల్ విద్యార్థులు ప్రత్తిపాటి మనోజ్, ప్రత్తిపాటి హర్షిత, అవుటుపల్లి ప్రదీప్, శుద్ధపల్లి వెంకట జగన్నాథ శర్మలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికకగా, ఈనెల 12, 13, 14 తేదీల్లో అనంతపురంలో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థులను, వారికి తర్ఫీదు ఇచ్చిన యోగా మాస్టారు మేడేపల్లి నాగరాజును హెచ్ఎం కెబిఎన్.శర్మ, విద్యాకమిటీ ఛైర్మన్ ప్రశాంతి, పాఠశాల ఉపాధ్యాయ బందం అభినందించారు.

రూ.19 లక్షలతో రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి-చల్లపల్లి: రాజ్యసభ సభ్యులు, ప్రముఖ సినీ రచయిత కె.వి.విజయేంద్రప్రసాద్ స్వచ్ఛ చల్లపల్లికి సహకారం అందిస్తున్నారు. రాజ్యసభ సభ్యుని నిధుల నుంచి రూ.50 లక్షలు చల్లపల్లికి కేటాయించారు. ఎంపీ నిధులను శ్మశానవాటికల అభివృద్ధికి వినియోగించేలా నిర్ణయించగా, ఆ నిధుల్లో రూ.19 లక్షలతో దళితవాడ సమీపంలో ఉన్న హిందూ శ్మశానవాటికలో రహదారి నిర్మాణానికి ప్రతిపాదించి పనులను ప్రారంభించారు. సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, స్వచ్ఛ చల్లపల్లి రథసారధి డాక్టర్ డిఆర్ కె.ప్రసాద్, వైస్ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎంపీటీసీ, కార్పోరేషన్ డైరెక్టర్ పైడిపాముల స్వప్నలు పనులను పర్యవేక్షించారు.

బోనస్ పంపిణీ

ప్రజాశక్తి ఘంటసాల: ఘంటసాల పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేసినట్లు సంఘం అధ్యక్షులు గొర్రెపాటి సురేష్ తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుండి నవంబర్ 30 వరకు సంఘానికి పాలు పోసిన 152 మంది ఉత్పత్తిదారులకు, రూపాయికి 10 పైసల చొప్పున మొత్తం రూ. 2,52,680 బోనస్‌గా అందజేశారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మాదక ద్రవ్యాలను వాడినా...విక్రయించినా తీవ్రమైన నేరమని ఎస్.ఐ ఎన్.వి.వి.సత్యనారాయణ హెచ్చరించారు. మంగళవారం కౌతవరం జెడ్పీ హైస్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా సదస్సును ఆయన చేపట్టారు. బాలలపై జరిగే నేరాలు, సైబర్ మోసాలపై, బాల్య వివాహాలు, డిజిటల్ అరెస్ట్ అవగాహన కార్యక్రమంలో గుడివాడ శక్తీ టీంతో కలసి నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ విద్యాసాగర్ నాయుడు, గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్, గారు ఉత్తర్వులు మేరకు, గుడివాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరావు ఆదేశాల మేరకు 300మంది విద్యార్థులకు ఈ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించామని ఎస్.ఐ సత్యనారాయణ తెలిపారు.

టెట్ నుండి మినహాయించాలని నిరసన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా) : టెట్ పరీక్షపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్లు వేయాలని, విద్యాహక్కు చట్టం సవరణలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ నుండి కలక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలక్టరేట్ ఎదుట నిర్వహించిన కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులు టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణత కావాలని, లేకుంటే వారిని సర్వీస్ నుండి తొలగించాలని 2025 సెప్టెంబర్ 1 సుప్రీంకోర్టు తీర్పు వెలువరచిందని, దీంతో రాష్ట్రంలో దాదాపు లక్షమంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందన్నారు. సుప్రీంట్ల తీర్పుపై మన రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని డిమాండ్ చేశూరు. యు టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎండి షౌకత్ హుస్సేన్ బి.కనకారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు తగు న్యాయం సత్వరమే చేయాలి డిమాండ్ చేశారు.కావున, ఉపాధ్యాయుల ఆందోళనను పరిగణనలోకి తీసుకుని సత్వరమే వారి సమస్య ప్రభుత్వం ద ష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యేందుకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్ర శేఖరావు కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు జె.లెనిన్ బాబు జిల్లా సహాధ్యక్షురాలు జె. ఝాన్సీ జిల్లా కార్యదర్శులు బీజీ గోపాలకృష్ణ పి పద్మాంజలి, కే రంగనాథ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు కష్టపడాలి : వర్ల

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఆటల్లో చాలెంజ్‌గా తీసుకుని విజయం సాధించాలి విద్యతో పాటు క్రీడలు, సాంస్కతిక కార్యక్రమాలకు సముచిత ప్రాధాన్యతనిచ్చి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి ప్రయోజకులుకావాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. ఏజిఅండ్‌ఎస్ఎస్ కళాశాల గోల్డెన్ జూబిలీ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఏర్పాటుచేసిన ఆటలు, సాంస్కృతిక పోటీలను మంగళ వారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యత నిస్తూ సిద్ధార్థా అకాడమీ ఉన్నతపాఠశా లల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం అభిందనీయమన్నారు. పోటీలకు 44 పాఠశా లల నుండి 1200మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషకరమని, దీనికి సంబంధించి రూ.2,60,000 నగదు ప్రోత్సాహకాలు విద్యార్థులకు ప్రకటించడం విశేషమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ డి.రామారావు, సిద్ధార్థా అకాడమి అధ్యక్షుడు మలినేని రాజయ్య, కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, కన్వీనర్ తాతినేని శ్రీహరిరావు, శివనాథ్, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి, డెరెక్టర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

క్రికెట్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి-గూడూరు: 69వ స్కూల్ గేమ్స్ లో భాగంగా కష్ణా జిల్లాకు సంబంధించిన అండర్ 17 బాలుర క్రికెట్ సెలక్షన్ గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం మంగళవారం జరిగినవి.ఈ టీంకు ఎంపిక కాబడిన క్రీడాకారులు త్వరలోనే ఎన్టీఆర్ జిల్లాలో జరిగే అంతర్ జిల్లాల టోర్నమెంట్ కం సెలక్షన్స్ లో పాల్గొనడం జరుగుతుంది.కష్ణాజిల్లా జట్టు సభ్యులుగా ఎం రణధీర్, వై హేమంత్ , సిహెచ్ కార్తీక్ రెడ్డి, ఎం ధన్విన్, ఏ మైకేల్, బీ రుత్విక్, భవ్య పలేల్, పి అభినవ్, టి రిషి,జి సంజిత్,కె నాగ అర్జున్ సింగ్, సిహెచ్ జి ష్ణ సాయి, టీ నవదీప్,ఎస్.యశ్వంత్, పి జయసాయి కష్ణాజిల్లా అండర్ 17 క్రికెట్ టీం జట్టు సభ్యులుగా ఎంపిక చేయబడినారు.ఈ సెలక్షన్స్ కష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు అయినటువంటి మత్తి అరుణ, గంపా రాంబాబు మరియు ఎన్టీఆర్ జిల్లా సెక్రెటరీ టి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించిన్నట్లు వారు తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-విజయవాడ : జిల్లాలోని ప్రకతి వ్యవసాయ సిబ్బందికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వై.శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవాడలోని ఎపిఎఒ ఆఫీస్‌లో మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎపిసిఎన్ఎఫ్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఎఎస్ విజయ్‌కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమంలో రైతులు ప్రకతి వ్యవసాయం గురించి స్పందించిన సమాచారం గురించి తెలుసుకున్నారు. రైతు సాధికార సంస్థ సీనియర్ సలహాదారులు రిటైర్డ్. ఐఎఎస్ రాయుడు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ జిల్లాలోని రైతులు అందరిలో కూడా ప్రకతి వ్యవసాయంపై ఆసక్తి కలిగేలా సిబ్బంది అన్నీ రకాల పంటలు, సాగు చేస్తున్న ఏ గ్రేడ్ ఏటీఎం మోడల్స్ ఉండాలని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి విజయకుమారి మాట్లాడుతూ.. రైతులు ప్రకృతి వ్యవసాయంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ బాలాజీ కుమార్, హెచ్ఒ వేణుమాధవ్, పాల్గొన్నారు.

సిఐటియు మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 18వ సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం బిఆర్‌టిఎస్ రోడ్డు దుర్గాపురంలోని ఎన్‌పిఆర్ శ్రామిక భవన్‌లో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల పట్ల మరింత దూకుడుగా వ్యవహరిస్తోందన్నారు. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేయాలనే ఆలోచన దుర్మార్గమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం విద్యుత్తు రంగాన్ని ప్రైవేటు వ్యక్తులు చేతుల్లో పెట్టేందుకు పావులు కదుపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సెంట్రల్ సిటీ నాయకులు ఎం.సీతారాములు, వై.సుబ్బారావు, యం.బాబురావు, బి.గోవిందు, ఎం.హనుమంతరావు, ఎం.వి రమణ,సి.హెచ్ మురళి, జి.వెంకటేశ్వరరావు (కొండ) పాల్గొన్నారు.

రోడ్లు బాగు చేయాలి



విజయవాడ : విజయవాడ 29వ డివిజన్‌లోని మధురానగర్ ఝాన్సీ రోడ్డు, బావిరోడ్డు, రాఘవ మస్తాన్రావు రోడ్లు కుంగిపోయి ప్రమాదాలకు నిలయంగా మారాయని, వెంటనే బాగు చేయాలని సిపిఎం మధురానగర్ కమిటీ కార్యదర్శి బి చిన్న ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై అక్టోబర్ 23న సచివాలయంలో వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదని, దాని ఫలితంగా అనేక మంది ద్విచక్రవాహన దారులు కిందపడి గాయాలపాలవుతున్నారన్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి చర్యలు తీసుకొని దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపోంలో రోడ్డు మీద బైఠాయించాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆహారం నాణ్యత పరిశీలన

ప్రజాశక్తి-పెడన, బంటుమిల్లి: రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ మంగళవారం కత్తివెన్ను, బంటుమిల్లి, పెడన మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ ఆహారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత ఆయన కత్తివెన్ను మండలం లక్ష్మీపురంలో రేషన్ షాప్, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అనంతరం సంగమూడిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూశారు. పిల్లలకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, దీనిపై విద్యార్థుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. పాఠశాలలో ఎక్కడైనా భోజనం బాగోకపోతే 9963985678 ఫోన్ నంబరుకు కాల్ చేసి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు. బల్లిపర్రు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో, స్టాక్‌లో వ్యత్యాసం ఉండటం గుర్తించిన ఆయన దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, విద్య, ఐసిడిఎస్, ఎస్సీ ఎస్టీ బీసీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెనమలూరు అభివృద్ధిపై సమీక్ష

ప్రజాశక్తి-కంకిపాడు: పెనమలూరు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను పరిష్కరించి అన్ని విధాలా అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పెనమలూరు మండలం పోరంకిలోని ద్వారకా కన్వెన్షన్ లో జిల్లా కలెక్టర్ శాసనసభ్యులు బోడే ప్రసాద్ తో కలసి పెనమలూరు నియోజకవర్గ అభివద్ధి సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గాలకు సంబంధించి చాలా ప్రతిష్టాత్మకంగా విజన్ యాక్షన్ యూనిట్ రూపొందించిందన్నారు. పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖలతోనూ కలసి సమీక్షించామని, దీర్ఘకాలిక సమస్యలు అయినటువంటి భూ సమస్యల పైన దృష్టి పెట్టామన్నారు. ఉయ్యూరు డివిజన్లో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి సంబంధించి స్థలం ఇస్తామని దాత సజ్జ వెంకటేశ్వరరావు ముందుకు వచ్చారని, నిధులు ఏ విధంగా సమకూర్చుకోవాలో కార్యాలయాలు ఎలా నిర్మించాలో నిర్మాణం ఎలా పూర్తి చేయాలో చర్చించామన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సహకారంతో ఎక్కువగా పన్నులు వసూలు చేసి ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలను మొదటి ప్రాధాన్యతగా కల్పించాలని అధికారులకు సూచించామన్నారు. ఈ సమావేశంలో ఉయ్యూరు ఆర్డిఓ బిఎస్ హేలా షారోన్, డ్వామా పిడి శివ, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, జడ్పీ సీఈవో కే కన్నమ నాయుడు, గహ నిర్మాణ సంస్థ జిల్లా అధికారి పోతురాజు, పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు పంపిణీ



ప్రజాశక్తి-తోట్లవల్లూరు: విద్యార్థులు నైపుణ్యంతో చదివి టెన్త్ లో ఉత్తమ మార్కులు సంపాదించాలని రిటైర్డ్ ఎంఈఓ వి.వెంకటరామయ్య అన్నారు. మంగళవారం పెనమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యుటిఎఫ్ ఆధ్వర్యంలో తయారుచేసిన టెన్త్ మోడల్ పేపర్లను ఆయన సొంత ఖర్చులతో విద్యార్థులకు అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ తోట్లవల్లూరు కార్యదర్శి యు.విజయశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. నాగేశ్వరరావు, ధనలక్ష్మి, శివరాం ప్రసాద్ తదితరులు పాల్గొని విద్యార్థులకు మోడల్ పేపర్స్ అందించారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ పి.వెంకటేశ్వరమ్మ సిబ్బందితో కలిసి చల్లపల్లిలోని మద్యం దుకాణాలను మంగళవారం తనిఖీలు చేశారు. బ్రాండ్ల రకాలు, వాటి కోడింగ్‌లు, రిజిస్టర్లను పరిశీలించారు. రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-విజయవాడ : బుధవారం జరిగే కౌన్సిల్ సమావేశపు అజెండా అంశాలపై సభ్యులడిగే ప్రశ్నలకు సమాధానాలిచ్చే విధంగా అధికారులు ప్రిపేర్ అవ్వాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. అజెండా అంశాలపై ఆయా విభాగాల ఉన్నతాధికారులతో కమిషనర్ మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విజయవాడ నగరాభివృద్ధికి ప్రజా ప్రతిపాదనలకు పొందుపరచిన సాధారణ సర్వసభ్య సమావేశపు అజెండాలో అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఆయా అంశాలపై అవగాహన ఉండాలన్నారు. వాటిపై ప్రస్తుతమున్న స్థితిగతులు, తీసుకోవాల్సిన చర్యలు పూర్తిస్థాయిలో తెలుసుకోవాలని అన్నారు. జోన్ వారీ అభివృద్ధి పనులు, ప్రజలకు అందించాల్సిన మౌలిక సదుపాయాలు అందించే కౌన్సిల్ ఎజెండా ప్రతిపాదనలు సహకరించాలని అన్నారు.

భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - విజయవాడ సిటీ: ఈ 11 నుండి ప్రారంభమయ్యే భవానీ దీక్షల విరమణల ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖరబాబు , టెంపుల్ ఇఒ. శీనా నాయక్, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. గిరి ప్రదక్షిణ ప్రాంతం, స్నాన ఘాట్లు, హోమ గుండాలు, విరుముడుల స్టాండ్ల ఏర్పాటు ప్రదేశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గిరిప్రదక్షిణ సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా పార్కింగ్ ఏర్పాట్లపై సూచనలు చేయడంతో పాటు, దర్శన సమయంలో యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. క్యూలైన్లను, దర్శనం అనంతరం దీక్ష దారులు వెళ్లే మార్గాలను కూడా పరిశీలించి పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం మోడల్ గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేస్తున్న కంట్రోల్ రూంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిసిపి షిరీన్ బేగం, ఎడిసిపి జి.రామ కృష్ణ, ఎసిపిలు ఎన్.వి.దుర్గారావు, డి.పవన్ కుమార్, రామ చంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పశ్చిమ నియోజకవర్గంలో సంతకాలను స్వీకరించినట్లు వైసిపి పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి వెలంపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం బ్రాహ్మణ వీధిలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి పిపిపి విధానాన్ని తీసుకువచ్చి పేదవాడికి వైద్య విద్యను దూరం చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ద్వారా కోట్ల రూపాయలు దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందన్నారు. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, పశ్చిమ వైసిపి కార్పొరేటర్లు, నాయకులు, పాల్గొన్నారు.

హుండీల ఆదాయం రూ.6.66 లక్షలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పాతబస్తీ రథం సెంటర్ సమీపంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం (పాత శివాలయం) హుండీల లెక్కింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. దేవస్థానం చైర్మన్ బొమ్మ మధు, ఆలయ కార్యనిర్వహణ అధికారి నటరాజన్ షణ్ముగం పర్యవేక్షణలో ఆగస్టు 5 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు దేవస్థానం హుండీలలో యాత్రికులు సమర్పించుకున్న కానుకలను లెక్కించారు. దేవస్థానంలోని 31 హుండీలను లెక్కించగా రూ.6,66,250 నగదును యాత్రికులు కానుకల రూపంలో సమర్పించుకున్నట్లు దేవస్థానం సిబ్బంది వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ సేవా భావంతో ఉండాలి

● హోం శాఖ మంత్రి అనిత

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పేద అనాథ బాలికలు విద్యను అభ్యసించేందుకు తరగతి గదుల నిర్మాణానికి రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ నిధుల సేకరణ చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. గురునానక్ కాలనీలోని ఎన్‌ఎసి కళ్యాణ మండపంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ ఆధ్వర్యంలో కోడాద సమీపంలోని మేళ చెరువు గ్రామంలో మహాత్మా గాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలలో ఆరు తరగతి గదుల నిర్మాణానికి రూ.45 లక్షల నిధుల సేకరణ నిమిత్తం డీ 3 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించి మాట్లాడారు. బాలికల కోసం తరగతి గదుల నిర్మాణం, టాయిలెట్స్ నిర్మించడం, వారి సంక్షేమం కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి మానవత్వంతో పాటు సేవా భావం కలిగి ఉండాలన్నారు. మాజీ జడ్జీ చైర్మన్ గద్దె అనురాధ మాట్లాడుతూ.. లేడీస్ సర్కిల్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ లేడీస్ సర్కిల్ చైర్మన్ అలేఖ్య కాట్రగడ్డ మాట్లాడుతూ.. కోదాడ మండలం మేళ్లచెరువు గ్రామం మహాత్మా గాంధీ కస్తూర్బా ప్రభుత్వ పాఠశాలను తమ బృందం సందర్శించిందని, ఆ సమయంలో విద్యార్థులంతా చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని, ఆ దృశ్యం తమను కలచి వేసిందని తెలిపారు. ఆరు తరగతి గదుల నిర్మాణానికి డి3 కార్యక్రమం ద్వారా నిధులను సేకరిస్తున్నామని, ఈ కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణానికి వినియోగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ సర్కిల్ చైర్మన్ మోహన్ కాట్రగడ్డ, డాక్టర్ చందన, శైలజ నవీన్, శాంతి, లేడీస్ సర్కిల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం : మేరా యువ భారత్ మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో మైలవరం ఎల్‌బిఆర్‌సిఇ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న విజయవాడలో జిల్లా స్థాయి మీట్ కార్యక్రమం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బాలుర విభాగంలో వాలీబాల్‌లో ప్రథమ స్థానం, షాట్ పుట్‌లో మొదటి బహుమతి, 100 మీటర్ల రన్నింగ్‌లో తృతీయ బహుమతి, మహిళల విభాగంలో కబడ్డీ ద్వితీయ స్థానం, 100 మీటర్ల రన్నింగ్‌లో మొదటి స్థానం, షాట్‌పుట్‌లో ద్వితీయ స్థానం తమ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు. సర్టిఫికెట్స్‌తో పాటు మెడల్స్, మెమెంటోలను ఈ సందర్భంగా అందజేశారన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండలంలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ రెడ్డిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి- 1 పివి నరసింహారావు, మండల విద్యా శాఖాధికారి-2 పజ్జూరి రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. డిఎస్‌సి- 2025 ఉపాధ్యాయుల జీతాలు త్వరగా చెల్లించాలని, టోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ బిల్లులు సకాలంలో చేయాలని, ప్రొసీడింగ్స్‌ను ఉపాధ్యాయులకు అందించాలని, పతి నెల యూనియన్ కో ఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.భవాని, మండల గౌరవ అధ్యక్షులు వల్లెపు శ్రీనివాసరావు, అధ్యక్షులు నాగలక్ష్మి, ప్రధాన కార్యదర్శి డి.ప్రకాష్, పాల్గొన్నారు.

కృత్రిమ మేధస్సుపై సదస్సు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : కృత్రిమ మేధస్సు ఇప్పుడు డిజిటల్ పరివర్తనకు కేంద్రంగా ఉందని, భద్రత, ప్రావృత, రోజువారీ సాధికారతను ముందుకు తీసుకెళ్తోందని శాంసంగ్ రీజినల్ ఇంచార్జ్ కె.కుమార్ అన్నారు. ఏంజి రోడ్డులోని సంస్థ కార్యాలయంలో సాల్వ్ ఫర్ టుమారో కార్యక్రమం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటీ ఢిల్లీ సహకారంతో సురక్షితమైన భారత్ కోసం ఏఐ అనే థీమ్ కింద అవగాహన కల్పించినట్లు తెలిపారు. సామాజిక ప్రభావం, ఏఐ ఆధారిత నిఘా నెట్‌వర్క్‌లు, మహిళల భద్రతా యాప్, రియల్ టైమ్ ఫాల్ డిటెక్షన్,అంధులకు రియల్ టైమ్ ఫేస్ రికగ్నిషన్, ఆఫ్‌లైన్ నావిగేషన్ సపోర్ట్‌ను అందించే ఏఐ గ్లాసెస్ ముఖ్యాంశాలుగా ఉన్నాయని తెలిపారు

యువత పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

ప్రజాశక్తి- విజయవాడ సిటీ : పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జున రావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని మేనేజ్మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఏఐసిటిఇ - ప్రాయోజిత రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు ఎంట్రప్రెన్యూరియల్ లీడర్షిప్ గైడింగ్ టీమ్స్ టువార్డ్స్ విజనరీ గోల్స్ సోమ, మంగళవారాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా ఎన్ఎస్ఐసి చీఫ్ మేనేజర్ ఆర్.జె.ఎస్.వి.రామారావు మాట్లాడుతూ సమాజానికి పారిశ్రామిక నాయకత్వం ఎంత కీలకమో వివరించారు. ఆధునిక కాలంలో వ్యాపారాలు, నూతన ఆవిష్కరణలు, నాయకత్వ ధోరణులు, స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్ వృద్ధికి ఇలాంటి సదస్సులు ఎంత ఉపయోగకరంగా ఉంటాయో ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు చలవాది మల్లికార్జునరావు, కరస్పాండెంట్ డాక్టర్ సి.ఏ.చిత్ర అమర్ సుధీర్, కోశాధికారి కాజా రఘువయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. సరవణ కుమార్, విభాగాధిపతి డాక్టర్ వి. చంద్రశేఖర్‌రావు పాల్గొని సదస్సును విజయవంతంగా ముగించారు.

ఎటువంటి విచారణకైనా సిద్ధం

● ఏపి కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీకాంత్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అన్ని నిబంధనల ప్రకారమే తాను ఏపి కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ అయ్యానని, తనపై వచ్చిన ఆరోపణల విషయంలో ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నానని ఏపి కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్ స్పష్టం చేశారు. బందరు రోడ్డులోని ఓ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ కొంత మంది తనపై నిరాధారమైన ఆరోపణలు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. కె.పి.రావుకు ప్రస్తుతం కబడ్డీ అసోసియేషన్‌లో ఎటువంటి ప్రాతినిధ్యం లేదని అన్నారు. పటమట పోలీసులు తనను పిలిచి విచారించిన మాట వాస్తవమేనని, అయితే తనపై వచ్చిన ఆరోపణలకు

సంబంధించిన ఆధారాలను తాను పోలీసులకు చూపించానని చెప్పారు. ఈ వివాదంలో ఎంపి కేశినేని శివనాథ్‌కు ఎటువంటి సంబంధం లేదని శ్రీకాంత్ తెల్పి చెప్పారు. అసోసియేషన్ కార్యక్రమాలకు ఆహ్వానించేందుకు మాత్రమే ఎంపీని కలిశానని తెలిపారు. వయసు ధృవీకరణలో ఎక్కడా మోసం చేయలేదని, కబడ్డీలో మ్యాచ్ ఫిక్సింగ్‌లు ఉండవని పునరుద్ఘాటించారు. కేవలం తనపై కక్షతో కబడ్డీ క్రీడాకారుల జీవితాలను బలి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఎన్ అర్జున రావు, ఎం.సుబ్బరాజు, వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలకు కొండపల్లి విద్యార్థినులు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: కౌశల్ 2025 టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి ఏకంగా ఆరుగురు విద్యార్థినులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కొండపల్లి బాలికోన్నత ఫ్లస్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని హేమలత తెలిపారు. జిల్లా నుండి మొత్తం 12 విభాగాలకుగాను ఆరు విభాగాలలో కొండపల్లి బాలికోన్నత ఫ్లస్ విద్యార్థినులు ఎంపికకావడం హర్షణీయమన్నారు. ఎనిమిదో తరగతి కె.కావ్య(క్విజ్), ఎస్‌కె.అఫ్రజబీన్ (పోస్టర్), 9 నుంచి పి.నేత్ర(క్విజ్), ఎస్‌కె.జానకిరాం, సుల్తానా (పోస్టర్), పదో తరగతి నుండి ఎం.హస్మిత (క్విజ్), ఎన్.కోమలిక (రీల్) విభాగాలలో ఎంపికయ్యారు. వీరు డిసెంబర్ 27న తిరుపతి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరవుతారు. ఎన్‌టిఆర్ జిల్లా డిఇఒ వి సుబ్బారావు విద్యార్థులను అభినందించారు.

టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని నిరసన

విజయవాడ : సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ నేతలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.శ్రీనివాసరావు ఎ.సుందరయ్య మాట్లాడుతూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు కోరుతూ సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటిషన్ వేయాలని, విద్యా హక్కు చట్టం సవరణ, యన్‌సిటిఈ నిబంధనలు సవరణ చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం యస్‌యస్‌సి విద్యార్థుల కోసం వంద రోజుల కార్యాచరణ కార్యక్రమంలో సెలవు దినాలలో పని చేసిన వారికి 10 రోజులు సిసిఎల్ లీవ్ యాప్‌లో నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి నిధులు మంజూరైనా ఉపాధ్యాయ దినోత్సవం జరపకపోవడాన్ని ఖండిస్తూ వెంటనే జరపాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు పి.లీల, జిల్లా కార్యదర్శి డి హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.